

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 05-06-2025 | సంపుటి - 24 | సంచిక - 34 | రూ : 4 | పేజీలు: 8


## సందేహాలు తీర్చేందుకు 'భూ మిత్ర'

- భూభారతి పోర్టల్‌లో నాలుగు భాషల్లో చాట్‌బాట్

**జూన్ 4, హైదరాబాద్:** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన 'భూ భారతి' పోర్టల్‌లో దరఖాస్తుదారుల సందేహాలు తీర్చేందుకు 'భూ మిత్ర' చాట్‌బాట్‌ను చేర్చారు. నాలుగు భాషల్లో సమాధానాలు చెప్పే ఈ చాట్‌బాట్‌ను ట్రిపుల్ ఐటీ

తరువాయి 2లో




# నెలనెలా యూరియా కోత

- ఏప్రిల్‌లో 48 వేలు, మేలో 66 వేల టన్నులు తగ్గించిన కేంద్రం
- జూన్‌లో ఇప్పటికి వచ్చింది 3 టన్నులే
- వర్షా కాలం పంటల సీజన్‌పై ప్రభావం!
- దిల్లీ వెళ్లి వివరించాలని సంచాలకునికి మంత్రి తుమ్మల ఆదేశాలు

**జూన్ 4, హైదరాబాద్:** రాష్ట్రంలో వానా కాలం సీజన్‌కు యూరియా సమీకరణ సమస్యగా మారనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా నిర్ణీత కేటాయింపుల మేరకు సరఫరా చేయడం లేదు. ఏప్రిల్, మే మాసాల కోటాలో భారీగా కోత విధించగా.. ఈ నెలలోనూ అదే పరిస్థితి కనిపిస్తుండటంతో వ్యవసాయ శాఖ వర్గాల్లో ఆందోళన నెలకొంది. కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ రాష్ట్రాలకు నెలవారీ ప్రణాళిక మేరకు యూరియాను పంపిస్తుంది. ప్రస్తుత వానాకాలం సీజన్ కోసం తెలంగాణకు 9.80 లక్షల టన్నులు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం సీజన్ ఆరంభానికి ముందే 5 లక్షల టన్నులు నిల్వ చేసి డిమాండుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ ద్వారా పంపిణీకి ప్రణాళిక చేసింది. కేంద్రం నిర్దేశించిన విధంగా ఏప్రిల్‌లో రాష్ట్రానికి 1.70 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 1.22 లక్షల టన్నులే పంపారు. తరువాతి నెలలో సర్దుబాటు చేస్తారని




తరువాయి 2లో

## ఒకనాటి బాలకార్మికుడే.. దేశాధ్యక్షుడు

- దక్షిణ కొరియా నూతన సారథి లీ జే-మ్యుంగ్ ప్రస్థానం
- తండ్రేమో మార్కెట్‌లో పారిశుద్ధ్య కార్మికుడు
- తల్లేమో పబ్లిక్ టాయిలెట్లలో అటెండర్
- ఫ్యాక్టరీల్లోనే గడిచిన బాల్యం
- మానవ హక్కుల న్యాయవాదిగా పేరు
- కష్టాలను, ఆర్థిక అసమానతలను అధిగమించి దక్షిణ కొరియా అధ్యక్ష స్థానానికి ఎదిగిన లీ

2లో



# సంబరం చిన్నబోయింది..



చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆటగాళ్లు

- తొక్కిసలాట ఘటనతో బెంగళూరులో విషాదం
- ఆర్సీబీ విజయోత్సవాలకు కత్తెర

18 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ ఎట్టకేలకు ఐపీఎల్ ట్రోఫీని సాధించింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. కప్పు ఆర్సీబీ సొంతమైన క్షణం నుంచి బెంగళూరులో సంబరాలు మిన్నంటాయి. రాత్రంతా ఆ నగరం నిద్రపోలేదు. తర్వాతి రోజు ఆర్సీబీ ఆటగాళ్ల సొంతగడ్డకు వస్తుండడంతో విజయోత్సవాలు ఇంకా గొప్పగా చేసుకోవాలనుకున్నారు అభిమానులు. అందుకు ఏర్పాట్లు కూడా ఘనంగానే జరిగాయి. కానీ చిన్నస్వామి స్టేడియం దగ్గర తొక్కిసలాట వల్ల 11 మంది చనిపోయి తీవ్ర విషాదం నెలకొనడంతో సంబరాలు చిన్నబోయాయి. ఈ ఘటన తర్వాత కూడా స్టేడియంలో విజయోత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు కానీ.. విషాదం కారణంగా అది కళ తప్పింది.

తరువాయి 2లో

## 1 ఏడాదిలోనే అమరావతి పరుగులు

- వేగం పుంజుకున్న రాజధాని నిర్మాణం
- ఇప్పటికే రూ.50వేల కోట్లకుపైగా పనులకు టెండర్లు ఖరారు

**జూన్ 4, అమరావతి:** రాజధానిలో నిర్మాణ పనుల పురోగతిని 'ఈనాడు' బృందం తాజాగా పరిశీలించింది. చాలా పనులు మొదలై, వేగంగా జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. వారికోసం నిర్మాణ సంస్థలు నివాస ప్రాంతాల్ని ఏర్పాటుచేశాయి.

తరువాయి 2లో



## న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌లో కొలువులు...



- అణుశక్తి విభాగానికి చెందిన న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)..197 పోస్టుల నియామకం చేయబోతోంది.

**జూన్ 4, హైదరాబాద్:** మొత్తం ఖాళీల్లో అన్‌రిజర్వ్‌డ్‌కు 76, ఈడబ్ల్యూఎస్‌లకు 22, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 59, ఎస్సీలకు 13, ఎస్టీలకు 27 కేటాయించారు. స్టైపెండరీ ట్రెయినీస్/ సైంటిఫిక్ అసిస్టెంట్ 11, స్టైపెండరీ ట్రెయినీస్/ టెక్నీషియన్ 166, అసిస్టెంట్ గ్రేడ్ 1 (హెచ్‌ఆర్) 9, అసిస్టెంట్ గ్రేడ్ 1 (ఎఫ్‌అండ్‌ఏ) 6, అసిస్టెంట్ గ్రేడ్ 1 (సీఅండ్‌ఎంఎం) 5 పోస్టులు ఉన్నాయి.

### అర్హతలు

స్టైపెండరీ ట్రెయినీస్/ సైంటిఫిక్ అసిస్టెంట్: మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ కెమికల్ బ్రాంచ్‌తో ఇంజినీరింగ్ డిప్లొమాలో 60 శాతం మార్కులు. స్టైపెండరీ ట్రెయినీస్/ సైంటిఫిక్ అసిస్టెంట్: సైన్స్ గ్రాడ్యుయేట్స్.. ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/

తరువాయి 2లో



## ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్యపెరుగుతున్న దూరం

- అమెరికా అధ్యక్షుడి నూతన బిల్లును దుయ్యబట్టిన టెస్లా అధినేత

**జూన్ 4:** వాషింగ్టన్: ధనికులకు, కంపెనీలకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేరకు భారీగా పన్నులు తగ్గించి, సంక్షేమ వ్యయానికి కోత పెడుతున్న డోనాల్డ్ ట్రంప్ 'అందమైన భారీ బిల్లును' హేయమైన, అసహ్యకర బిల్లుగా పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ తూర్పారబట్టారు. పాలక రిపబ్లికన్ పార్టీకి తన విమర్శ రుచించదని తెలిసీ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మస్క్ బిల్లును విమర్శించారు. దీనివల్ల పాలక పార్టీలో, ట్రంప్ దగ్గర ఆయన పలుకుబడి తగ్గవచ్చు. అమెరికా కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం పొందిన ఈ బిల్లు ప్రస్తుతం ఎగువ సభ సెనెట్ పరిశీలనలో ఉంది.

తరువాయి 2లో

## 2027 ఫిబ్రవరిలో జన, కులగణన



- అదే నెలలో పూర్తి చేయాలని నిర్ణయం
- తొలి దశలో 2026లోనే హౌస్ లిస్టింగ్
- రెండో దశలో జనాభా లెక్కల సేకరణ
- మంచు ప్రభావిత ప్రాంతాల్లో అంతకు ముందే..
- ఈ నెల 16న గెజిట్ నోటిఫికేషన్
- కేంద్ర హోంశాఖ ప్రకటన
- రూ.13,000 కోట్ల వ్యయ అంచనా
- జన గణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన!

దిల్లీ: దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటే కుల గణననూ చేపట్టి అదే నెల చివరి నాటికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటలకల్లా జన గణన పూర్తి కానుంది. అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన

తరువాయి 2లో

# సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

* **సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఆగస్టు 19 నుంచి 22 వరకు కుత్బుల్లాపూర్ లోని (మహారాజ గార్డెన్)లో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూరాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిధ్యం ఇచ్చిన సీపీఐ మేడ్చల్ జిల్లా సమితికి వారు అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హార్ధిక, ఆర్ధిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే , మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్ కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్సాహంకు, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమామహేష్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, జీ. దామోదర్ రెడ్డి, జే. లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. స్వామి, హరినాధ్ రావు, ఎస్. శంకర్ రావు, శంకర్, టి. సత్య ప్రసాద్, కృష్ణ, సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్, సహదేవ్, శశిదర్ రెడ్డి, సల్మాన్ బేగ్, యాదయ్య, మాధవి, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర, నాగరాజు, రవి చంద్ర, ప్రమీల, డీజీ. నరేంద్ర ప్రసాద్, నర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నల్గొండ విద్యార్థికి డీఐఈఓ అభినందన..



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ ఫలితాలు 2025 లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అలిండియా స్థాయిలో 204వ ర్యాంకు సాధించిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి సపావట్ పవన్ ను డీఐఈఓ దస్రు నాయక్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదుగాలని విద్యార్థికి సూచించారు. అదే విధంగా ఎస్ఆర్ అధ్యాపక బృందాన్ని అభిందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ఏవో .సరితా రెడ్డి డీన్ కిషోర్ కుమార్, లెక్చరర్లు వర్ధన్, శ్రీనివాస్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ కమిటీ ద్వితీయ వార్షికోత్సవం



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ స్టేట్ కమిటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ పోలీస్ ఆఫీసర్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ కన్వీనర్ఎలమంచిలి వెంకటరమణ, నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ అయ్యప్ప బరిగే ముఖ్య అతిథులుగా పాల్గొన్నరు. హైదరాబాదులోని ఏఎస్ రావు నగర్ లో జరిగిన ఈ కార్యక్రమం లో ఎలమంచిలి వెంకటరమణ సెంట్రల్ పోలీస్ ఆఫీసర్ చేతుల మీదుగా సభ్యులకు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఆర్ ఓ ఏఐ సమస్త అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, సమాజంలో జరిగే సైబర్ నేరాలను మహిళల పట్ల జరిగే అఘాయిత్యాలను మన సంస్థ సభ్యులు అందరూ అరికట్టడంలో ముందుండాలన్నారు. సమాజ సేవ కోసం కృషి చేయాలని ఇందుకోసం తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఈ సంస్థకు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైర్మన్ నాగమణి, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మొమిన్ భాష,తెలంగాణ స్టేట్ చైర్మన్ నారాయణ రెడ్డి,తెలంగాణ స్టేట్ మహిళా ఇన్చార్జ్ ఆశ , తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పద్మ , తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఉదయ శంకర్, తెలంగాణ స్టేట్ మహిళ వైస్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, తెలంగాణ స్టేట్ చీఫ్ చైర్మన్ నరేష్ ,జోసెఫ్, అక్బర్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, కృష్ణ, సుధారాణి, దుర్గ, మల్లిక, భారతి, లక్ష్మీనారాయణ,హ్యూమన్ రైట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : వివేకానందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదినం సందర్భంగా బుధవారం అమెరికాలోని డల్లాస్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తోకలసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిశారు. అనంతరం కలిసి ప్రయాణం చేశారు.

## ఉద్యమకారుడు జయరాజుకు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంకు మొక్కను బహూకరించిన నైనిక రజువా





ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సత్కారం అందుకున్న తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రజాకవి, ప్రకృతి కవి, సింగరేణి ఆణిముత్యం జయరాజుకు మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి హరిత దీక్షాపరురాలు చిన్నారి నైనిక రజువా మొక్కను బహూకరించారు. తెలంగాణ ప్రభుత్వంచే నగదు పురస్కారం, సత్కారం అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజాకవి జయరాజును మంగళవారం సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నందు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ అతి పిన్న వయస్సులోనే ప్రకృతి హరిత దీక్ష తీసుకుని మొక్కలను నాటడం అభినందనీయమన్నారు. అనంతరం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంకు సైతం నైనిక రజువా మొక్కను అందచేయగా, ఆయన నైనికతో మాట్లాడుతూ ఎప్పుడు హరిత దీక్ష చేపట్టావు, ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటావు అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నైనికను సీఎండీ అభినందిస్తూ త్వరలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టబోయే మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

: **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీ దేవిపల్లి తాసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జయరాజు స్ఫూర్తి, ముందు తరాలకు ఆదర్శం

* **కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మీరు అందించిన స్ఫూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు, సుందర సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి ముందు తరాల వారికి ఆదర్శంగా ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ స్ఫూర్తిదాతగా కోటి రూపాయల నగదు బహుమతి అందుకున్న జయరాజును మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా ఆహ్వానించి, తన ఛాంబర్లో ఘనంగా శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి పరిరక్షణకోసం మీతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. సన్మాన గ్రహీత జయరాజు మాట్లాడుతూ.. దేశం గర్వించే స్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ ,రైతులకు మునగ సాగు ఎడల అవగాహన కల్పించడంలోనూ, జిల్లాను ముందు వరుసలో నిలపడం, జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా జయరాజు, ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు కలెక్టర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు రాజేంద్రప్రసాద్, సైదులు, నాగ సీతారాములు, సుగుణ రావు, వెంకట ముత్యం, సురేష్, వరలక్ష్మి, శోభారాణి, సాగర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల బియ్యము పంపిణీ



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు ఈసారి మూడు నెలలకు సంబంధించి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి తెలిపారు. జిల్లాలో ఆదివారం బియ్యం పంపిణీ మొదలుకాగా, ఆమె పలు రేషన్ షాపు ల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ కార్డుదారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ను ఎంఎల్ఎస్ పాయింట్ నుండి చౌకధరల ధూఖనములకు ధఫల వారీగా తరలించుచున్నారని తెలిపారు. ఈ నెలలో 30వ తేదీ వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపులలో నేటి వరకు 32,488 మంది కార్డు దారులు బియ్యం తీసుకున్నారని డీసీఎస్ఓ రుక్మిణీ దేవి తెలిపారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి ఆలయంలో బోనాలు మహోత్సవం



కుత్బుల్లాపూర్,( ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో రోడా మేస్త్రి నగర్ శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి శ్రీ వీరభద్ర స్వామి , శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మందిరంలో బోనాలు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినేత, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, అంజి, మర స్వామి, కుమార్ ,సురేష్, స్వామరాజ్ , చిన్న స్వామి, నవీన్, ఆనంద్, మురుగేష్ , వీరేశం, మున్నా, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడం నా బాధ్యత

* **ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిర్మాణ పత్రాల పంపిణీ**
* **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ కట్టించి సొంత ఇంటి కల నెరవేర్చడం తన బాధ్యత అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దామెర గ్రామ పంచాయతీ పరిధి శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండలం, సంస్థాన్ నారాయణపురం మండలాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిర్మాణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చిందన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పదివేల ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కట్టించడమే తన లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యంతో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు, స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు త్వరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని, ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వాంకుడోతు బుజ్జి, మాజీ జడ్పిటిసిలు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి వీరమళ్ళ భానుమతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి బోనాల మహోత్సవం




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లోని తమిళ్ బస్తి శ్రీ శ్రీ శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చింతల్ డివిజన్ రోడమేస్త్రి నగర్ లోని శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి , శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , యువజన నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, 18మందికి గాయాలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల పరిధిలోని ఖైతాపురం గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, మరో 18మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న శివాంజలి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు బుధవారం ఉదయం 4:30గంటల సమయంలో విజయవాడ-హైదరాబాద్ రహదారిపై చౌటుప్పల్ మండల పరిధిలోని ఖైతా పురం గ్రామ సమీపంలో ఎటువంటి హెచ్చరిక లేకుండా అజాగ్రత్తగా నిలిపిన లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. తీరుపాలుకు చెందిన బస్సు డ్రైవర్ మేడపాలి కొండలరావు (41), బస్సులో ప్రయాణిస్తున్న పరుచూరివారిపాలెం గ్రామానికి చెందిన దందేబోయిన గోవిందమ్మ (47)లు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న మరో 18మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దందేబోయిన మహేందర్ పోలీసులకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నేటి నుంచి 'జవాన్ కప్' క్రికెట్ టోర్నమెంట్

**– మీడియా ఎలెవెన్ ఆధ్వర్యంలో పోటీలు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మీడియా ఎలెవెన్ ఆధ్వర్యంలో నాలుగురోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వైద్యులు, జ్యుడీషియల్, ఎలక్ట్రికల్, మీడియా రెండు జట్లు, పోలీస్, సింగరేణి జట్లు పాల్గొనున్నాయి. ఈ టోర్నమెంట్ లో విజేతకు రూ.30 వేల నగదు బహుమతి అందచేయనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఈ టోర్నమెంట్ లో విజేతకు అందచేసే నగదు బహుమతితోపాటు, ప్రజలు, వివిధ వర్గాల నుంచి సేకరించే విరాళాలను భారత సైనిక సంక్షేమ నిధికి అందచేయనున్నట్లు చెప్పారు. ప్రజల్లో దేశభక్తి, యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశ్యంతోపాటు పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో అద్భుత విజయం సాధించడంపట్ల భారత జవాన్లకు సంఘీభావం తెలుపుతూ ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5, 6, 7, 8 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 8 జట్ల మధ్య వివిధ మ్యాచ్‌లు నిర్వహించి విజేతలను ప్రకటించనున్నట్లు వివరించారు. ఈ పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా భారత సైనిక సంక్షేమ నిధికి తమవంతు సహాయంగా విరాళాలు అందచేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు ఆర్థిక భరోసా నిస్తుంది

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ముఖ్యమంత్రి సహయ నిధి నిరు పేదలకు ఆర్థిక భరోసా నిస్తుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు రూ.6.10 లక్షలను మంజూరు చేయించి బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాధితులకు ఎమ్మెల్యే ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహయ నిధి నిరుపేద ప్రజల పాలిటా వరమన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

* **పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ ఆలయ అభివృద్ధి పనులపై దేవస్థానం కార్యాల యంలో బుధవారం నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఆలయ ఈఓ వెంకట్రావు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, దేవస్థాన, వివిధ శాఖల అధికారులు ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజపేట, ప్రజాస్ఫూర్తి : ఎం. ఈ.ఎఫ్. యాదాద్రి భువన గిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మాధవి మహేష్ మాదిగ ల 15వ, వివాహ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న యాదగిరిగుట్ట తన నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించి, వివాహ వార్షి కోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంజ మాధవి మహేష్ మాదిగ లు బిర్లా ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమీల మహేందర్ గౌడ్, రాజపేట కంటెస్టెంట్ జెడ్పిటిసి బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఇంజ నరేష్, యాదగిరిగుట్ట టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ కాలనీలో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పటిష్టమవుతుందన్నారు. గతంలో ఎస్. ఎన్.డి.పి నిధుల ద్వారా గోదావరి హోమ్స్ నందు మురుగు నీరు ప్రవాహ సమస్యను పరిష్కరించగలిగామని, రానున్న రోజుల్లో గోదావరి హోమ్స్ కాలనీలోని పార్కుతో పాటు సీసీ రోడ్డు పనులను చేపట్టి కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి కె.రామా చారి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేఖర్, ఎల్లా గౌడ్, రాముడు యాదవ్, శ్రీకాంత్, కుంట వేణు, చక్రవర్తి, శంకర్, విజయ్ హరీష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుమార్, ఆటో బలరాం, మహిళా నాయకురాలు పద్మా, అరుణా రెడ్డి, కృష్ణవేణి, పద్మా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలేనా పనులు అవుతాయా..!

* మల్లపురంలో త్వరితగతిన మెడికల్ కళాశాలను వెంటనే నిర్మాణం చేయాలి
* కమిషన్ల కోసం పనులకు శంకుస్థాపనా.
* ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి.

యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటారా.. పనులను పూర్తి చేస్తారా అని బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి ప్రభుత్వాన్ని నిలదీశారు. కాల్వపల్లి, కొలనుపాక బ్రిడ్జి పనులు కమిషన్ల కోసం పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పారుపల్లి బ్రిడ్జి ఎందుకు చేయడం లేదన్నారు. స్వచ్ఛంధ సంస్థతో యాదగిరిగుట్ట పట్టణంలో డంపింగ్ యార్డు పూర్తైనా ఎందుకు వాడటం లేదన్నారు.దీనిపైనా సోయి లేదా ఏడాదిన్నర అవుతున్న ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లేందుకు నిర్మిస్తున్న ప్లై ఓవర్ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కొండ కింద నిర్మించిన నిత్యా అన్నధాన భవనం ఎందుకు ప్రారంభించడం లేదన్నారు.విశ్వ సుందరీమణులకు 36 లక్షలు కేటాయించిన ఆలయాధికారులు.. భక్తులకు అన్నధాన భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదనీ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ భవనానికి శంకుస్థాపన పనులు చేసినప్పటికి ఇప్పటి వరకు పునాధి కూడ తీయలేదన్నారు. శోభయమానంగా ఉండాల్సిన



యాదగిరి క్షేత్రంలో వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనికి అధికారులు, ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.రిజిస్ట్రేషన్ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించాలన్నారు.మెడికల్ కళాశాల ఎక్కడ నిర్మాణం చేస్తున్నారు స్పష్టత లేదు. గత ప్రభుత్వమే పనులకు శంకుస్థాపన చేసినారు. ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదనీ తెలిపారు. భూ నిర్వాసితులకు దుకాణాలను వెంటనే అప్పగించాలి. గత ప్రభుత్వం ఇప్పటికే దుకాణ సముధాయం నిర్మాణం చేసిందన్నారు. వంద పడకల ఆస్పత్రి ఊసే లేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన పనులు ఎందుకు ప్రారంభించలేదనీ తెలిపారు.మెడికల్ కళాశాల తరగతులను భువనగిరిలో ఎందుకు నిర్వహిస్తున్నారన్నారు. త్వరితగతిన మెడికల్ కళాశాలను వెంటనే మల్లాపురంలో నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూర్ ప్రచార ప్రచారప్రాయంగా ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలో రేవంత్ రెడ్డి టూరు కాంగ్రెస్ పార్టీకి ప్రచారంగా వాడుకునే ప్రయత్నాలు సాగుతున్నాయే తప్ప ఆయన పర్యటన వల్ల నియోజకవర్గానికి ఒరిగేది ఏమీ లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరబోయిన సత్యనారాయణ, అరే శ్రీధర్, దండబోయిన వీరేశం, కొన్యాల నరసింహారెడ్డి, షారాజీ రాజేష్ యాదవ్, పబ్బల రాజు, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

* ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున



భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు.30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో , సి ఆర్ ఆర్ మరియు ఎం ఆర్ ఆర్, ఆర్ అండ్ నిధులు 80 కోట్ల రూపాయల తో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో, కొలనుపాక, కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు ,ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలలో ఎన్ రోల్ మెంట్ కై టీఎస్ యుటిఎఫ్ ప్రచార జాత

రాజపేట , ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకు ప్రచార జాత రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందనీ, మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, విద్యా హక్కు చట్టం కారణంగా మధ్యాహ్నం భోజనం,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదివేలకు పైగా నూతన ఉపాధ్యాయులు నియమించడంతో ఉపాధ్యాయుల కొరత తీరిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి




గదులు ఆట స్థలాలు ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ లేబరేటరీలతో పాటు అహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో పిల్లల మానసిక ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి అనూవుగా ప్రభుత్వ పాఠశాల రూపుదిద్దుకుంటున్నాయని, అందుకే ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలని చదివించాలని,నాణ్యమైన విద్యను పొందటంతో పాటు ఫీజుల భారం నుంచి ఉపశమనం పొందవచ్చని, ప్రభుత్వ బడుల్లో నర్సరీ తరగతులను సాధించుకుందామని, ప్రభుత్వ బడుల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వాన్ని కోరదామని, నాణ్యమైన మధ్యాహ్నం భోజనంతో పాటు పిల్లలకు ఉదయం అల్పాహారం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ. వెంకటాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. కరుణాకర్, సభ్యులు జి. సిద్ధులు , జిల్లా నాయకులు దర్శనం వెంకన్న, డి. రవి, టి.ఉప్పలయ్య, డి నరేష్, తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం లోని వీధుల్లో, ప్రధాన రోడ్ల పైన ప్రచార జాత సాగింది.

## హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

చౌటుప్పల్ , ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులు అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 3:45 గంటల ప్రాంతంలో అశోక్ లేలాండ్ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేశారు. జనగాం జిల్లాలోని నవాబ్ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి, పత్రాలు లేకుండా ఐదు ఎద్దులను అక్రమంగా తుక్కుగూడ హైదరాబాద్ వైపు తరలిస్తుండగా పట్టుకున్నారు.ఈ మేరకు హైదరాబాద్ కు చెందిన ఎండీ . ఉమర్(34),జెజె నగర్, సూర్యాపేట.ఎండీ.ముజాయిద్, (45)ల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్ : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. నోటీసులను నిరసిస్తూ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. “ అది కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్. కాళేశ్వరం పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుంది. కేసీఆర్‌ది గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టు నిర్మించారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్ వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయట్లేదు. తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించట్లేదు. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. భాజపాలో ఉన్న తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లాడకపోవడం శోచనీయం. గోదావరి బనకచర్లను ఆపే బాధ్యతను ఆయన తీసుకోవాలి. కాళేశ్వరానికి జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి” అని కవిత అన్నారు.

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

: మంత్రి పొంగులేటి

అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. రూ. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ



ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.







# నగలకి తులిప్ అందం!




రంగుల్లో విరిసే తులిప్ పూల అందాల్ని చూడ్డానికే ఎంతోమంది పర్యటకులు ఆయా ఉద్యానవనాలకు ప్రత్యేకంగా వెళుతుంటారు. సీజన్‌లో మాత్రమే పూసే ఆ పూలంటే పాశ్చాత్యులకి ఎంతో ప్రేమ. ఇప్పుడిప్పుడు ఆ పూల అందం మనవాళ్లకీ నచ్చడంతో దేశంలోని చల్లని ప్రాంతాల్లో పెంచేస్తున్నారు. బొకేలు, పెళ్లి వేడుకల్లోనూ తులిప్ పూలను అలంకరిస్తున్నారు. అక్కడితో సరిపెట్టుకుంటే చెప్పేదేముందీ... మనవైన నగల్లోకీ ఆ అందాల్ని చొప్పించేస్తున్నారు. గుండ్రంగా లేదా కోలాకారంలో ఉండే పగడాల్నిసైతం ఆ పూల ఆకారంలో చెక్కి మరీ నగలు తయారుచేస్తున్నారు. నల్లపూసలు, పెండెంట్లు, దిద్దులు, ముత్యాల నెక్లెస్‌లు, హారాలు, సెమీప్రెషియన్ రాళ్ల దండలు... ఇలా అన్నింటా ఈ లేలేత గులాబీ పగడాల తులిప్‌లు కనువిందు చేస్తున్నాయి. పైగా ఇవి బంగారంతో చేసిన వాటిల్లోనే కాదు, వన్‌గ్రామ్, గోల్డ్ ప్లేటెడ్ నగల్లోనూ అందంగా








# లాబుబూ తెలుసా?

లాబుబూ... ఇప్పుడు ఎక్కడ చూసినా... ఇదే ట్రెండ్! బాలీవుడ్ నటి అనన్య పాండే సహా పలువురు హాలీవుడ్ తారలు దీనిపై మనసు పారేసుకున్నారు. కొంతమంది అయితే ఈ ట్రెండ్‌పై ఉన్న ప్రేమను పలు ఇంటర్వ్యూల్లోనూ పంచుకున్నారు. అసలేంటీ లాబుబూ అంటారా! ఇది ఒక బుల్లి మాన్‌స్టర్ బొమ్మ... ఆరు అంగుళాల పొడవు ఉండే దీన్ని హాంకాంగ్ కళాకారుడు తయారుచేశారు. చైనా సంస్కృతి ఆధారంగా... అక్కడి పురాణాలు, జానపద కథల సృజనాత్మకతను జోడించి రూపొందించారు. దీన్ని హ్యాండ్ బ్యాగులకు చార్మ్స్‌గా ఉపయోగిస్తున్నారంతా. ఇప్పుడు తారలూ మనసు పడటంతో వైరల్ అవుతోంది. మీకూ నచ్చాయా! ప్రయత్నించేయండి మరి.




## స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు..

### ఉత్తర్వులపై సంతకాలు చేసిన ట్రంప్



**న్యూఢిల్లీ:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ తాజాగా సంతకాలు చేశారు. టారిఫ్‌లు అమెరికా కాలమానం ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 12:01 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. యూకేతో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో వారికి మాత్రం టారిఫ్‌లు 25 శాతంగానే ఉండనున్నాయి.

కాగా, స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు ఊతం వస్తుందని, జాతీయ సరఫరా పెరుగుతుందని, దీంతో చైనాపై ఆధారపడే సందర్భాలు తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు.

అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ డీల్‌కు చెందిన తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉందన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ కూడా ఉండదన్నారు. ప్రతి స్టీల్ పరిశ్రమ కార్మికుడికి 5 వేల డాలర్ల బోనస్ అదనంగా వస్తుందని పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో జరిగిన ర్యాలీలో ట్రంప్ చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో 2 లక్షల మార్కు దాటిన 'ఈవీ'లు

### తెలంగాణలో జోరుగా ఈవీ వాహనాల కొనుగోళ్లు

**ఈవీలతో వాటి యజమానులకు, పర్యావరణానికి మేలు**

**మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యధికంగా 80 శాతం బైక్‌లు**



**హైదరాబాద్:** పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. ఈవీల వల్ల ఈ సమస్య ఉండదు. దీంతో కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవీ వాహనాల అమ్మకాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీల) సంఖ్య 2 లక్షల మార్కును అధిగమించింది. కాలుష్య నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఈవీ పాలసీతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు పెరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసేవారికి రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే (మార్చి 31) నాటికి రవాణాశాఖ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1.96 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఏప్రిల్ నెలాఖరుకు ఆ సంఖ్య 2 లక్షలు దాటినట్లు రవాణాశాఖ వర్గాలు వెల్లడించాయి. మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల్లో అత్యధికంగా (80 శాతం పైగా) బైక్‌లు ఉండగా, ఆ తర్వాత కార్లు ఉన్నాయి. ఈవీ వాహనాలతో యజమానులకు, పర్యావరణానికి మేలు జరుగుతోంది. పెట్రోల్, డీజిల్ ఖర్చుతో పోలిస్తే ఛార్జింగ్ ద్వారా వాహన యజమానులకు ఖర్చు బాగా ఆదా అవుతోంది.

## మరో నయా ఈవీ స్కూటర్ లాంచ్‌కు బజాజ్ సిద్ధం..



**న్యూఢిల్లీ:** బజాజ్ కంపెనీ జూన్ నెలలో బడ్జెట్ ఫ్రెండ్లీ చేతక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బజాజ్ ఆటోకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ కంపెనీ ఆదాయాల సమావేశంలో చేతక్ 2903 మోడల్‌కు అప్‌డేటెడ్ వెర్షన్‌పై కంపెనీ పని చేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త మోడల్ బజాజ్ ఈవీ అధికారికంగా జూన్‌లో ప్రారంభం కానుందని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం చేతక్ 2903, 3501, 3502, 3503 పేర్లతో నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంది. క్యూ4లో చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో అమ్మకాల చార్టుల్లో అగ్రస్థానంలో నిలిచిన తర్వాత బజాజ్ దాని సరసమైన శ్రేణిని మరింత వైవిధ్యపరచాలని కోరుకుంటోంది. చేతక్ బ్రాండ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో నాలుగో త్రైమాసికంలో భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో చేతక్‌ను నంబర్ వన్ స్థానానికి చేరింది. బజాజ్ ఈ-స్కూటర్ మార్కెట్‌లో 29 శాతం వాటాను కైవసం చేసుకుంది.

బజాజ్ చేతక్ 2903 వెర్షన్ 2.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 123 కి.మీ.ల రేంజ్ తో పనిచేస్తుంది. ఇది 4 గంటల్లో 100 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఈ స్కూటర్ గరిష్టంగా 63 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుందని చెబుతున్నారు. అలాగే ఈ స్కూటర్ హిల్ హోల్డ్‌తో పాటు రెండు రైడ్ మోడ్‌లను కలిగి ఉంటుంది. ఈ స్కూటర్ ధర ధర రూ. 98,498(ఎక్స్-షోరూమ్) ఉంటుంది. అయితే కొత్త అప్‌డేటెడ్ వెర్షన్ 35 సిరీస్ బ్యాటరీతో 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 153 కి.మీల పరిధితో వస్తుందని భావిస్తున్నారు. 35 సిరీస్ 3503కు సంబంధించిన ఎంట్రీ-లెవల్ మోడల్ ఆధారంగా కొత్త వేరియంట్ 35 లీటర్ల బూట్ స్పేస్, పెద్ద అండర్-సీట్ స్టోరేజ్, 63 కిలోమీటర్ల వరకు టాప్ స్పీడ్‌ను పొందవచ్చని అంచనా వేస్తున్నారు

అలాగే బజాజ్ నయా స్కూటర్ ఇది 3 గంటల 25 నిమిషాల్లో 0-80 శాతం వరకు ఛార్జ్ అవుతుందని, అలాగే 151 కి.మీ.ల పరిధిని అందిస్తుందని వివరిస్తున్నారు. ఈ స్కూటర్‌లో రెండు రైడ్ మోడ్‌లు ఉంటయి. బజాజ్ చేతక్‌కు సంబంధించిన న్యూ జెనరేషన్ 35 సిరీస్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 3503 ధర రూ. 102,500, 3502 ధర రూ. 122,499, 3501 ధర రూ. 122,500గా ఉంది. ఈ కొత్త అప్‌డేటెడ్ వేరియంట్ ధర రూ. 1 లక్ష లోపు ఉంటుందని భావిస్తున్నారు.

## ఐసీసీ ట్రోఫీల వీరుడి కల సాకారం

### ఐపీఎల్ టైటిల్‌తో కోహ్లీ 'సిక్సర్'..!





**అహ్మదాబాద్:** భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ కల సాకారమైంది. టీమిండియా ఆటగాడిగా పలు ఐసీసీ ట్రోఫీలు గెలుపొందిన విరాట్.. ఐపీఎల్‌లోనూ 'ఛాంపియన్' అనిపించుకున్నాడు. 17 ఏళ్లుగా తనను ఊరిస్తూ వస్తున్న ట్రోఫీని అహ్మదాబాద్ స్టేడియంలో ఎంతో మురిపెంగా చేతపట్టుకున్నాడు విరాట్. తన సుదీర్ఘ కెరియర్‌లో అందని ద్రాక్షలా మిగిలిన ఐపీఎల్ ట్రోఫీతో విరాట్ చేసిన సంబురం అంతా ఇంతా కాదు. ఆటగాడిగా ఎన్నో మైలురాళ్లు, రికార్డులు అధిగమించిన భారత క్రికెట్ స్టార్ వన్డే వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన భారత జట్టులో సభ్యుడు. ఐపీఎల్ విజేతగా నిలిచిన అతడి ఖాతాలోని టైటిళ్ల సంఖ్య ఆరుకు చేరింది. టీమిండియా తరఫున విజయవంతమైన ఆటగాళ్లలో ఒకడైన కోహ్లీ ఐసీసీ ట్రోఫీల వీరుడిగా పేరుగాంచాడు. అండర్ -19 వరల్డ్ కప్ హీరోగా సీనియర్ జట్టులోకి వచ్చిన అతడు.. అనతికాలంలోనే కీలక ఆటగాడిగా ఎదిగాడు. స్వదేశంలో జరిగిన 2011లో వన్డే వరల్డ్ కప్‌తో తొలి ఐసీసీ టైటిల్ తన ఖాతాలో వేసుకున్నాడు కింగ్. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ, 2024లో టీ20 వరల్డ్ కప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలుపొందని జట్టులో సభ్యుడైన కోహ్లీ.. ఇప్పుడు ఐపీఎల్ ట్రోఫీతో సిక్సర్ కొట్టాడు. పదిహేడో సీజన్‌లో ప్లే ఆఫ్స్ దాటలేకపోయిన ఆర్సీబీ 18వ ఎడిషన్‌లో కప్పు గెలవాలనే కసితో ఆడింది. లీగ్ దశలో 8 విజయాలతో ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లిన బెంగళూరు క్వాలిఫయర్ 1లోనూ పంజా విసిరింది. బలమైన పంజాబ్ కింగ్స్‌ను 101కే ఆలౌట్ చేసి.. భారీ విజయంతో ఫైనల్లో అడుగుపెట్టింది. టైటిల్ పోరు లోనూ రాణించిన విరాట్ 43 పరుగులతో జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు.

అనంతరం కృనాల్ పాండ్యా (2-17), భువనేశ్వర్(2-38)ల విజృంభణతో పంజాబ్ ఓటమి అంచున నిలిచింది. ఆఖర్లో శశాంక్ సింగ్ (61 నాటౌట్) పోరిడినా ఆర్సీబీ విజయాన్ని అడ్డుకోలేకపోయాడు. హేజిల్‌వుడ్ 20వ ఓవర్ చివరి బంతి వేయగానే ఉబికివస్తున్న కన్నీళ్లను దాచుకున్న రన్ మెషీన్.. భావోద్వేగానికి లోనయ్యాడు. చేతుల్లో తన ముఖాన్ని దాచుకొని.. ఇన్నాళ్లుగా మోస్తున్న గుండె బరువు దిగిపోయింది అన్నట్టు మైదానంలో కూలబడ్డాడు కోహ్లీ. '18 ఏళ్లు అవుతోంది. ఆర్సీబీ కోసం నా శక్తినంతా ధా రబోశాను. నా జీవితంలో ఇలాంటి రోజు వస్తుంద ని అనుకోలేదు. ఈ రోజు నేను ప్రశాంతంగా చిన్నపిల్లాడిలా నిద్రపోతాను' అంటూ మ్యాచ్ అనంతరం వెల్లడించాడు కోహ్లీ.

## టీమిండియాతో సిరీస్.. ఇంగ్లండ్‌ను వెంటాడుతున్న బౌలింగ్ కష్టాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ జట్టుకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించాలనే కసితో ఉన్న ఆతిథ్య జట్టుకు బౌలింగ్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పేసర్ మార్క్‌వుడ్, జోఫ్రా ఆర్చర్ గాయపడ్డారు. క్రిస్ వోక్స్ సైతం ఫిట్‌నెస్ కోసం నానా పాట్లు పడుతున్నాడు. అంతలోనే యువ పేసర్ గస్ అట్కిన్సన్ సైతం గాయం పడ్డాడు. దాంతో ఇండియాతో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. కండరాల గాయంతో బాధపడతున్న ఈ స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు సమయం పట్టడనుంది. సో.. జూన్ 20 మొదలయ్యే మొదటి టెస్టులో అతడు ఆడడం దాదాపు అసాధ్యమే.

'యువ పేసర్ గస్ అట్కిన్సన్ కుడి కాలి తొడకండరాల గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతడు ఇండియాతో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టుకు దూరమయ్యే అవకాశముంద'ని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో అట్కిన్సన్ గాయపడ్డాడు. దాంతో.. అతడు వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు.

ఇప్పుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లో భాగంగా టీమిండియాతో సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ తొలి టెస్టులోపు అట్కిన్సన్ కోలుకొని, ఫిట్‌నెస్ సాధించకుంటే ఇంగ్లండ్‌కు వైవిధ్యమైన పేస్ బౌలర్ కొరత ఏర్పడనుంది. నిరుడు వేసవిలో అరంగేట్రం చేసిన అట్కిన్సన్ 12 మ్యాచుల్లోనే 55 వికెట్లు పడగొట్టాడు.

**గిల్ సారథ్యంలో..**

శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు జూన్‌లో ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జూన్ 20న ఇరుజట్ల మధ్య తొలి టెస్టుతో సిరీస్ మొదలవ్వనుంది. జూలై 2న రెండో టెస్టు, జూలై 10న మూడోది, జూలై 23న నాలుగో మ్యాచ్, జూలై 31న ఐదో టెస్టులో భారత్, ఇంగ్లండ్ తలపడుతాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఇరుజట్లకు ఇదే మొదటి సిరీస్. కాబట్టి.. ఇరుజట్లు విజయం కోసం తమ అస్త్రాలను ఉపయోగించనున్నాయి. సిరీస్ కొల్లగొట్టేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. కోహ్లీ, రోహిత్, అశ్విన్ వంటి సీనియర్లు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. కుర్రాళ్లతో నిండిన జట్టను గిల్ ఎలా నడిపిస్తాడు అనేది ఆసక్తికరంగా మారనుంది.

## స్టార్ జోడీకి చుక్కెదురు.. కరుణాకరన్, ఆద్య ముందంజ



**ఇండోనేషియా:** ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటుతున్నారు. సింగిల్స్‌లో సింధు, డబుల్స్‌లో సాత్విక్ జోడీలు ముందంజ వేయగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ ద్వయం సైతం అదరగొట్టింది. అలవోకగా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే.. ఇదే విభాగంలో పోటీపడిన భారత క్రీడాకారులు తొలి రౌండ్‌లోనే ఓటమితో ఇంటిదారి పట్టారు.

ఇండోనేషియా ఓపెన్‌లో కరుణాకరన్-ఆద్యా వరియత్ జోడీకి తొలి రౌండ్‌లో కఠిన ప్రత్యర్థి ఎదురైంది. అయినా సరే పట్టుదలగా ఆడిన భారత మిక్స్‌డ్ జంట చైనీస్ తైపీకి చెందిన యె హాంగ్ వీ, నికొలె గొంజలెస్ చాన్ ద్వయాన్ని మట్టికరిపించింది. ఉత్కంఠగా సాగిన పోరులో 15-21తో తొలి సెట్‌లో ఓడినా ఒత్తిడికి లోనవ్వలేదు కరుణాకరన్, ఆద్యా. 45 నిమిషాల పాటు నువ్వానేనా అన్నట్టు జరిగిన మ్యాచ్‌లో భారత రాకెట్ ద్వయం 21-16, 21-17తో చివరి రెండు సెట్లలో ప్రత్యర్థి ఆట కట్టించింది.

**ఫేవరెట్ ద్వయం ఓటమి**

మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-రుత్విక శివానీ గద్దే జోడీకి మాత్రం నిరాశే మిగిలింది. యుచీ షిమొగమీ, సయక హొబర(జపాన్) చేతిలో భారత ద్వయం 14-21, 9-21 చిత్తుగా ఓడిపోయింది. అశిత్ సూర్య-అమృత ప్రముతేశ్ జోడీకి సైతం మొదటి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఫేవరెట్ అయిన ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం కూడా ముందంజ వేయలేకపోయింది. సెకండ్ సీడ్ టాంగ్ జీ చెన్, ఈ వీ తోహ్(మలేషియా)లకు కనీసం పోటీ ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది.

## చైనాలో ఆసియా కప్.. ట్రోఫీ విజేతకే వరల్డ్ కప్ బెర్తు..!



**హంగ్జౌ:** మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ షురూ కానుంది. 10 రోజుల పాటు జరుగనున్న ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్ బీలో చోటు దక్కించుకున్న భారత జట్టు తొలి పోరులో థాయ్‌లాండ్‌ను ఢీ కొట్టనుందని బుధవారం హాకీ ఇండియా వెల్లడించింది.

గత ఎడిషన్‌లో కాంస్యం కొల్లగొట్టిన టీమిండియా ఈసారి పసిడిపై గురి పెట్టింది. మరో విషయం ఏంటంటే.. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు నేరుగా అర్హత సాధించనుంది. సో.. భారత జట్టు ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే కసితో ఉంది.

ఆసియా కప్ పోటీలకు అర్హత సాధించిన జట్లను గ్రూప్ ఏ, గ్రూప్ బీలుగా విభజించారు నిర్వాహకులు. పూల్- ఏ లో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ జట్లకు చోటు దక్కింది. పూల్-బీలో భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది. సెప్టెంబర్ 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, సెప్టెంబర్ 8న సింగపూర్‌తో అమీతుమీ తేల్చుకోనుంది టీమిండియా. 'పూల్ బీలో డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్‌తో మ్యాచ్ మాకు పెద్ద సవాలే. కానీ, ఆరంభంలోనే కఠిన ప్రత్యర్థిని ఎదుర్కోవడం ద్వారా మా క్రీడాకారిణుల నైపుణ్యాలు మెరుగుపడతాయి. ప్రస్తుతానికి బాగా ఆడడంపైనా, క్రమశిక్షణతో ఉండడం మీద మాత్రమే మేము దృష్టి పెడుతున్నాం. ఒక్కో మ్యాచ్ గెలుస్తూ ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఫైనల్‌కు చేరడంతో పాటు ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్నాం. తద్వారా 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించాలనేది మా ప్రధాన ఉద్దేశం' అని భారత సారథి సలీమా టెటే వెల్లడించింది. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

# 'హరిహర వీరమల్లు' పారితోషికంపై సంచలన నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్

**'హరిహర వీరమల్లు' సినిమా అడ్వాన్స్ వెనక్కి ఇచ్చిన పవన్ కళ్యాణ్**

**నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికభారం దృష్ట్యా ఈ నిర్ణయం**



**టాకీస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు పవన్ కళ్యాణ్ తన తదుపరి చిత్రం 'హరిహర వీరమల్లు' విషయంలో ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ సినిమా కోసం తాను తీసుకున్న పారితోషికాన్ని నిర్మాత ఏఎం రత్నంకు తిరిగి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. తద్వారా, మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. సినిమా నిర్మాణంలో జాప్యం, నిర్మాతపై పడిన ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 'హరిహర వీరమల్లు' చిత్రం 2020లో అధికారికంగా ప్రారంభమైంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో కొంత భాగం చిత్రీకరణ జరుపుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం, అనంతరం జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించి, ఆయన ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో సినిమా షూటింగ్ పలుమార్లు వాయిదా పడింది. ప్రజా సేవకే తొలి ప్రాధాన్యం ఇస్తున్న ఆయన, షూటింగ్‌కు పూర్తి సమయం కేటాయించలేకపోయారు. ఈ క్రమంలో, సినిమా పూర్తి చేసే బాధ్యతను ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ తీసుకుని, మిగిలిన భాగాన్ని ఇటీవలే పూర్తి చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉండటం వల్ల నిర్మాణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఇది నిర్మాత ఏఎం రత్నంపై అదనపు ఆర్థిక భారాన్ని మోపింది. ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న పవన్ కళ్యాణ్, తాను అడ్వాన్స్‌గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని నిర్మాతకు తిరిగి ఇచ్చేయాలని నిర్ణయించుకున్నారు. నిర్మాత శ్రేయస్సును కోరే నటుడిగా పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సినీ వర్గాల్లో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉంది.



# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

**పారితోషికంలో సగం రిటర్న్**

**టాకీస్:** సిద్ధు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్దంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్ధు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్ధు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్ధు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్ధు లాంటి నటులు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు.

# థగ్‌లైఫ్‌తో అభిరామి రీఎంట్రీ

**టాకీస్:** చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో



రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.





# మాస్ మహరాజ్ సరసన 'అషికా రంగనాథ్'

టాకీస్: ఆషికా రంగనాథ్ తెలుగులో మరో క్రేజీ ఛాన్స్ వచ్చిందని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ', 'చిత్రలహరి', 'రెడ్' చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల మాస్ మహరాజ్ రవితేజతో ఓ మాస్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నాడు. 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలనలో ఉండగా, ఈ చిత్రానికి ఇద్దరు కథానాయికలు అవసరం. ప్రస్తుతం కేతిక శర్మ పేరు ఒక హీరోయిన్‌గా ఫైనల్ కాగా, మరో ప్రధాన పాత్రకు ఆషికా రంగనాథ్ పేరును పరిశీలిస్తున్నారట.. కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన ఆషికా రంగనాథ్ తెలుగులో స్పీడ్ పెంచుతోంది. 2016లో 'క్రేజీ బాయ్' అనే కన్నడ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ 'రాంబో 2', 'మధగజ', 'రేయ్మో' వంటి సినిమాలతో అక్కడ క్రేజీ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగు ఇండస్ట్రీలోకి కల్యాణ్‌రామ్ సరసన 'అమిగోస్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆషికా గతేడాది సంక్రాంతికి నాగార్జునతో 'నా సామి రంగ'తో హిట్ కొట్టింది. తమిళంలో 'పట్టత్తు అరసన్', 'మిస్ యూ' వంటి చిత్రాల్లో కనిపించిన ఈ బ్యూటీ గ్లామర్‌తో పాటు నటనలోనూ మెప్పిస్తోంది. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన 'విశ్వంభర'లో కీలక పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ బ్యూటీకి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్లు టాక్ నడుస్తోంది. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ, చిత్రలహరి, రెడ్... చిత్రాలతో పేరు తెచ్చుకున్న కిషోర్ తిరుమల.. మాస్ మహరాజ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. దీనికి 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లు నటించాల్సి ఉంది. దీనికోసం 'డ్రాగన్' బ్యూటీ కయాదు లోహర్, 'ప్రేమలు' హీరోయిన్ మమితా బైజు పేర్లు వినిపించినప్పటికీ ఫిక్స్ కాలేదు.

# ఇంట్రెస్టింగ్‌గా 'మాలిక్' టీజర్




**టాకీస్:** బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాలిక్ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు పుల్కిత్ దర్శకత్వం వహిస్తుండగా.. టిప్స్ ఫిల్మ్స్, నార్తర్న్ లైట్స్ ఫిల్మ్స్ బ్యానర్లపై కుమార్ తౌరానీ, జే షెవాక్రమణి నిర్మిస్తున్నారు. మానుషి చిల్లర్ కథానాయకగా నటిస్తుండగా.. ప్రసేన్‌జిత్ ఛటర్జీ, మేధా శంకర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూలై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. ఈ చిత్రం 1988 అలహాబాద్ నేపథ్యంతో కూడిన అండర్‌వరల్డ్ డ్రామాగా తెరకెక్కినట్లు తెలుస్తోంది. సామాన్య యువకుడి నుంచి ఒక వ్యక్తి గ్యాంగ్‌స్టర్‌గా ఎలా మారాడు అనేది ఈ సినిమా స్టోరీ అని సమాచారం. రాజ్‌కుమార్ రావు గతంలో చేసిన కామెడీ లేదా సాఫ్ట్ పాత్రలకు భిన్నంగా, పూర్తిగా క్రూరమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఇందులో కనిపించబోతున్నాడు.

## 'దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సిరీస్

# పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ

**టాకీస్:** టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెబ్‌సిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.